క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరిటౌన్ : పట్టణంలో విద్యుత్ టవర్ షిఫ్టిక్ పనులు చేపుడున్న నేపథ్యంలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు హౌసింగ్‌బోర్డు కాలని, వైఎస్ఆర్‌గార్డెన్ వెనుకబాగం, హైదరాబాద్ చౌరస్తా, జలీల్‌పుర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలన్నారు.

బీబీనగర్: మండలంలోని వెంకిర్యాల, పల్లెగూడెం, పడమటిసోమారం, రుద్రవెల్లి, రాఘవాపురం, మక్తా అనంతారం, ముగ్దుంపల్లి, గుర్రాలదండి, జంపల్లి, మాదారం, రావిపహాడ్ గ్రామాల్లో సోమవారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపియనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ మనోహర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకిర్యాల, బొల్లేపల్లి 33కేవీ ఫీడర్ చానళ్ల మరమ్మతులు చేపడుతున్నందున సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేస్తున్న స్వీపర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం సీఐటీయూ కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కౌసల్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీపర్స్‌కి ఇచ్చేది తక్కువ వేతనమైన గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉందని వెంటనే ఆ వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలు వారి సర్వీస్ ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కనీస వేతనం కనీసం రూ.18వేలు ఇవ్వాలన్నారు. సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాల స్వీపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కౌసల్య, శంకరమ్మ , జిల్లా నాయకులు లక్ష్మి , చంద్ర కళ , పారిజాత, మాధవి, వసంత, బాలమణి , నర్సమ్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులను విస్మరించిన ప్రభుత్వం

భువనగిరిటౌన్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సర్వేలో వికలాంగులను ప్రభుత్వం విస్మరించిదని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు. ఆదివారం ఆ సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంటింటి కుటుంబ సర్వే పత్రంలో వికలాంగుల వైకల్య రకాన్ని తెలియజేసే గడియ లేకుండా సర్వే పత్రాన్ని ముద్రించడం వల్ల వికలాంగుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియవస్తుందన్నారు. వైకల్య రకాన్ని గుర్తించకుండా వికలాంగులకు సంక్షేమ పథకాల అమలు ఎలా సాధ్యమవుతుందని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లెపల్లి స్వామి జిల్లా కోశాధికారి కొత్త లలిత తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని విద్యానగర్ కాలనీలో ముసలి కాటమయ్య దేవాలయం వద్ద చేపట్టిన సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆదివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడూరి పరమేష్, బొబ్బిళ్ల మురళి, చెరుకు లింగస్వామి, బొంగు రమేష్, ఉష్కాగుల నాగరాజు, గోశిక వినయ్‌కుమార్, ఉష్కాగుల వెంకటేశం, శ్రీశైలం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అండగా నిలవాలి

చౌటుప్పల్ : వృద్ధులకు ప్రతిఒక్కరూ అండగా నిలవాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. దివంగత కాంగ్రెస్ నాయకుడు బీపీ రాములు జయంతిని పురస్కరించుకుని ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో వృద్ధులకు వాకర్లు, చేతికర్రలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, ఆలె నాగరాజు, కుటుంబసభ్యులు కరుణ, విజయ్‌కుమార్, భావన, విక్రంకుమార్, వరుణ్‌కుమార్, నాయకులు అంతటి బాలరాజు, పోలోజు అనిల్‌కుమార్, ఎండి.ఖయ్యూం, శ్రీనివాస్, అచ్చయ్య, ఉప్పునూతల నర్సింహ, శామకూర రాజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పర్యటనను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : మండలంలో తలపెట్టిన ఎంపీ లక్ష్మణ్ పర్యటనను విజయవంతం చేయాలని బీజేపీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. మండలంలో వరి ధాన్యం కొనుగోళ్లను పరిశీలించేందుకు ఎంపీ వస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన రకాల హామీలు అమలుకాకపోవడం, ధాన్యం కొనుగోళ్లు, బోనస్ అంశాలపై ముఖాముఖి నిర్వహిస్తారని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని జైకేసారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మునగాల అమరేందర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండు, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు పబ్బతి శేఖర్, పగిళ్ల కిరణ్‌కుమార్‌రెడ్డి, జక్కలి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

అందని పశువైద్యం

- పశువైద్య కేంద్రాల్లో వేధిస్తున్న సిబ్బంది కొరత
- సకాలంలో వైద్యసేవలందక ఇబ్బందులు పడుతున్న పాడిరైతులు


చొల్లేరులో తాళం వేసి ఉన్న ఉప పశువైద్య కేంద్రం


కాచారంలో..

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలో మూగ జీవాలకు పశువైద్యం అందని ద్రాక్షలా మారింది. పశువైద్యశాలల్లో సిబ్బంది కొరతతోపాటు సరిపడా వసతులు లేక పశువులకు సరైన వైద్యం అందడం లేదు. వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన పశువులకు పశువులకు రోగం వస్తే వైద్యం చేసే దిక్కు లేక అవి మృత్యువాత పడక తప్పడం లేదు. మండలంలో 23 గ్రామ పంచాయతీలకు గాను యాదగిరిగుట్ట, మల్లాపురం, వంగపల్లి గ్రామాల్లోని పశువైద్య కేంద్రాలున్నాయి. కాచారం, చొల్లేరు, చిన్నకందుకూరు గ్రామాల్లో పశువైద్య ఉప కేంద్రాలు ఉన్నాయి. పశువైద్య కేంద్రాల్లో కేవలం ముగ్గురు డాక్టర్‌లు ఉన్నారు. ఉప కేంద్రాలల్లో జేవీఓలు, వెటర్నరీ అసిస్టెంట్‌లు, అటెండర్‌లు ఉండి వైద్య సేవలు నిర్వహించాలి. కానీ ఆయా గ్రామాల్లో పశు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉండడం, మరి కొన్ని చోట్ల వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించకపోవడంతో పాడి పశువులకు సకాలంలో వైద్యం అందడం లేదని పాడిరైతులు వాపోతన్నారు.

ప్రైవేటు వైద్యమే దిక్కు..

గ్రా మాల్లో పశు వైద్య కేంద్రాలు ఎప్పుడూ మూసి వేసి ఉండడం.. వైద్య సిబ్బంది అందుబాటులో లేక పోవడంతో పాడి రైతులు ప్రైవేటు వైద్యులను, గోపాల మిత్రలను ఆశ్రయిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ దుకాణాల్లో మందులు కొనుగోలు చేసి రైతులే పశువులు, గొర్రెలకు చికిత్సలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలంలో గొర్రెలు, మేకలకు గాలికుంటు వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని రైతులు వాపోతున్నారు. పశువైద్యశాలల్లో పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి సకాలంలో పశువులకు వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



మా గ్రామంలో పశు వైద్య కేంద్రం ఎప్పుడు మూతపడే ఉంటుంది. పశువులు రోగాల బారిన పడితే, వైద్యం చేయించాలని సెంటర్ వద్దకు వస్తే, వైద్య సిబ్బంది, ఎవరూ అందుబాటులో ఉండడం లేదు. దీంతో పశువులు మృత్యువాత పడుతున్నాయి. మూగజీవాలను రక్షించుకోవడానికి ప్రైవేటు వైద్యులైన గోపాల మిత్రలను ఆశ్రయించాల్సి వస్తుంది. గ్రామంలో పశువైద్య కేంద్రం ఉన్నప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. అధికారులు స్పందించి, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా చర్య తీసుకోవాలని కోరుతున్నాం.

– చిన్నం శ్రీకాంత్, చొల్లేరు

పశు వైద్యం అందడం లేదు



లక్షలు ఖర్చు చేసి పశువైద్య కేంద్ర భవనాలను నిర్మించిన రైతులకు ఉపయోగకరంగా లేకుండా పోయింది. కాచారం గ్రామంలో పశువైద్య కేంద్రంలో డాక్టర్ లేకపోవడంతో పశువైద్య కేంద్రం ఎప్పుడు మూతపడే ఉంటుంది. పాడి రైతులు ఫోన్ చేసి, తమ మూగజీవాలకు వైద్యం చేసుకుంటున్నారు. ప్రభుత్వాధికారులు స్పందించి రైతులకు ఎల్లవేలలా అందుబాటులో ఉండే విధంగా పశువైద్యాధికారిని నియమించి సేవలను అందజేయాలని కోరుతున్నాం.

– బేజాడి కుమార్, కాచారం

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి


బొమ్మలరామారం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

బొమ్మలరామారం : కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మర్యాల, పిల్లిగుండ్ల తండా, చౌదర్‌పల్లి, రామ లింగంపల్లి, జలాల్‌పూర్ గ్రామాల్లో ఆదివారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దేశెట్టి చంద్రశేఖర్, శ్రీను నాయక్, సింగిర్తి మల్లేష్, శ్రీరాములు నాయక్, మోకు మధు సూధన్ రెడ్డి, ఎనగండ్ల సుధాకర్, ధనావత్ సునీత, పడమటి పావని, రామిడి జంగారెడ్డి, రాంరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, ముద్దం శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్, రాజరెడ్డి, మన్నె శ్రీధర్, కుకుట్ల ఈశ్వర్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

12నుంచి ఉపాధి హామీ సామాజిక తనిఖీలు

రామన్నపేట : ఈ నెల 12 నుంచి 19వ తేదీ వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ తెలిపారు. ఈ నెల 12న బాచుప్పల, కొమ్మాయిగూడెం, బి.తర్కపల్లి, నీర్నెముల, కుంకుడుపాముల గ్రామాల్లో, 13న వెల్లంకి, సర్నేనిగూడెం, తుమ్మలగూడెం, కక్కిరేణి గ్రామాల్లో 15న ఎన్నారం, శోభనాద్రిపురం, సిరిపురం, బోగారం గ్రామాల్లో, 16న జనంపల్లి, సూరారంలో, 17న ఇస్కిళ్ల, మునిపంపుల, పల్లివాడ గ్రామాల్లో 18న కొత్తగూడెం, నిదానపల్లి, దుబ్బాక, లక్ష్మాపురం గ్రామాల్లో 19న రామన్నపేట, ఉత్తటూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలి

భువనగిరి టౌన్ : ఎస్సీ వర్గీకరణను రద్దు చేయాలని మాల మహానాడు రాష్ట్ర నాయకుడు పడిగం ఆంజనేయులు అన్నారు. ఆదివారం భువనగిరి పగిడి పల్లి గ్రామంలో జరిగిన మాల మహానాడు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటివరకు ఐక్యంగా ఉన్న దళితుల మధ్య ఎస్సీ వర్గీకరణ చిచ్చు పెడుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ రద్దు కోసం మాలలు ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఆకుల పాండు, పడిగం సంతోష్, దొంత సత్యం నోముల శ్రీనివాస్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన భోజనాలు


వన మహోత్సవంలో పాల్గొన్న శ్రీ కర్ణభక్త బస్వేశ్వర మైత్రి సేన సభ్యులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ కర్ణభక్త బస్వేశ్వర మైత్రి సేన ఆధ్వర్యంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆదివారం జలాల్‌పురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో కార్తీక వన భోజన మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు స్వామివారికి ప్రత్యేకపూజలు చేశారు. ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి సహపంక్తి భోజనాలు చేశారు. కార్యక్రమంలో మద్దెలమ్మ దేవి ఆలయ చైర్మన్ రుద్ర చెన్నకేశవులు, కుడికాల భాస్కర్, బస్వేశ్వర మైత్రిసేన అధ్యక్షుడు శలా సుబ్బారావు, ఉపాధ్యక్షుడు కాసకోటి నాగులు, ప్రధానకార్యదర్శి అందెకోటి మణికంఠ, శ్రీనివాస్‌రావు, కాసాఆది వీరగణేశ్, గుడిమెట్ల మల్లికార్జునరావు, అందెకోటి వెంకటేశ్, వాసా సుబ్రహ్మణ్యం, పొన్న కోటేశ్వరరావు, శలా హేమంత్, అందె రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

గుండాల : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామ చంద్రయ్య కోరారు. ఆదివారం మండలంలోని మరిపడిగ గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకోసం ఎంతో మంది ఎదురు చూస్తున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఉన్న అన్ని చెరువులు, కుంటలను గోదావరి జలాలతో నింపాలన్నారు. యాసంగికి రైతులకు రైతు బంధు వేయాలని కోరారు. సీపీఐ పార్టీ కార్యకర్తలు సభ్యత్వ రుసుమును చెల్లించి సభ్యత్వాలు పొందాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు పి.దయాకర్‌రెడ్డి, పి.సత్యనారాయణచారి, బద్దుల శ్రీను, శివరాత్రి స్వామి, మల్లయ్య, బక్కయ్య, భిక్షం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే విమర్శలు


సమావేశంలో మాట్లాడుతున్న కూర వెంకటేశం

భువనగిరి టౌన్: కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు కూర వెంకటేష్ అన్నారు. ఆదివారం భువనగిరిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ పునర్జీవంతో పరివాహక ప్రాంత ప్రజల కష్టాలు తీరనున్నాయన్నారు. కానీ ఇప్పటివరకు ప్రజల బాగును విస్మరించిన బీఆర్ఎస్ అభివృద్ధిని స్వాగతించాల్సింది పోయి ముఖ్యమంత్రి, మంత్రులపై పోలీసులకు ఫిర్యాదు చేయడం సిగ్గుచేటన్నారు. సమావేశంలో రాములు, పడిగల ప్రదీప్, శ్రీనివాస్ ఆదినారాయణ పాల్గొన్నారు.

బహిరంగ క్షమాపణలు చెప్పాలి

బీబీనగర్: ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ నాయకుడు కొల్పుల అమరేందర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బీబీనగర్‌లోని కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డితో అభివృద్ధి జరగదని ఏపని చేయలేదని బీఆర్ఎస్ నేతలు అనడం సరికాదని ఏ పదవి లేకున్నా గతంలో అనిల్‌కుమార్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశాడన్నారు. కరోనా సమయంలో ఎంతో మందికి అండగానిలిచాడని ఇప్పుడు నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్నాడన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, కాసుల అంజనేయులుగౌడ్, బాల్‌రెడ్డి, బాలకృష్ణగౌడ్, గోళి నరేందర్‌రెడ్డి, వాసుదేవ్‌రెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్యామ్‌గౌడ్

ఆటలు ఆడేదెలా?


సిరిపురం ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ధాన్యం రాశులు

రామన్నపేట : క్రీడాకారులతో కిటకిట లాడ్సిన పల్లెల్లోని తెలంగాణ క్రీడా మైదానాలు ప్రస్తుతం వరి కోతల నేపథ్యంలో ధాన్యపు రాశులతో నిండుగా కనిపిస్తున్నాయి. రామన్నపేట మండలం సిరిపురం ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో కొన్నేళ్లుగా ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. వానాకాలం సీజన్‌లో వరికోతలు మొదలు కొనుగోళ్ల చివరినాటికి కనీసం రెండు మూడునెలల సమయం పడుతుంది. క్రీడా ప్రాంగణాన్నే కొనుగోలు కేంద్రం మార్చడంతో విద్యార్థులు క్రీడలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థుల ఆటంకం కలుగకుండా రైతులకు అనువైన ప్రదేశాన్ని గుర్తించి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

తప్పలు లేకుండా సర్వే నిర్వహించాలి

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


బొమ్మలరామారం : సర్వే ఫారాలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య


భువనగిరిటౌన్ : సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న పి.రామాంజులరెడ్డి


ఆత్మకూరు(ఎం) : కుటుంబ సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు


మోటకొండూర్ : చామాపూర్‌లో సర్వే నిర్వహిస్తున్న ఎన్యుమరేటర్లు

బొమ్మలరామారం : తప్పులు లేకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను నిర్వహించాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో ఆదివారం నిర్వహించిన కుటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వే ఫారాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వేలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులాలకు సంబంధించిన వివరాలను సిబ్బంది సేకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి, సర్వే సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని ఎంపీడీఓ యాకుబ్‌నాయక్ అన్నారు. మండలవ్యాప్తంగా ఆదివారం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు మండలంలో 668 కుటుంబాల ద్వారా సమాచారాన్ని ఎన్యుమరేటర్లు సేకరించారన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

రామన్నపేట : సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ బి.యాకుబ్ నాయక్ అన్నారు. ఆదివారం మండలవ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే కొనసాగింది. ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్, ఎంపీఓ రవూఫ్‌అలీలు సర్వే జరుగుతున్న తీరును పరిశీలించారు.

కొనసాగుతున్న సమగ్ర కుటుంబ సర్వే

వలిగొండ : మండలవ్యాప్తంగా కుటుంబ సర్వే ఆదివారం కొనసాగింది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి నమోదు చేస్తున్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి జగన్నాథం, ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏపిఓ కేదారీశ్వర్, ఎంఈఓ భాస్కర్, సూపర్వైజర్లు, ఎన్యుమరేటర్లు పాల్గొన్నారు.

గుండాల : ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆదివారం కొనసాగింది. సర్వేను మండల సూపర్‌వైజర్, ఏఎస్ఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా ఆదివారం సమగ్ర కుటుంబ సర్వే కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారు.

మోటకొండూర్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆదివారం కొనసాగుతుంది. ఎన్యుమరేటర్లు ఇంటింటికి తిరిగి సమగ్ర సర్వే వివరాలను సేకరించారు. కార్యక్రమంలో సర్వే సూపర్‌వైజర్లు, ఎన్యుమరేటర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఆదివారం కొనసాగింది. మండలంలోని అనంతారం, తాజ్ పూర్ గ్రామాల్లో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీఓ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి తప్పులు లేకుండా ఇంటి యా జమానుల నుంచి వాస్తవమైన సమాచారం సేకరించాలన్నారు. కార్యక్రమంలో ఎన్యుమరెటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే పరిశీలన

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను ఆదివారం మున్సిపాలిటీ నోడల్ ఆఫీసర్ పి.రామాంజులరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్క కుటుంబం పాల్గొనే విధంగా ప్రతిరోజు ప్రజలను చైతన్యపరిచే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


వలిగొండ : సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి జగన్నాథం


రామన్నపేటలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ యాకుబ్‌నాయక్


భువనగిరిరూరల్ : సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

వలిగొండ : ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాలులో నిర్వహించిన డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు చేసిన సమావేశం ప్రియాంకా గాంధీ పాల్గొని యువతకు యూత్ డిక్లరేషన్ పై 5అంశాలపై హామీ ఇచ్చారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఆ హామీలను ఎప్పుడు నెరవేరుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మామిడి వెంకట్‌రెడ్డి, మాటూరి బాల్ రాజు, మద్దెల రాజయ్య, సిరిపంగి స్వామీ, తుర్కపల్లి సురేందర్, నాగటి ఉపేందర్, పల్లె మధు, కవిడే సురేష్, ఎండీ ఖయ్యూం పలువురు డీవైఎఫ్ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మోత్కూరు : సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని ఎస్ఐ డి.నాగరాజు అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ఆదివారం రాత్రి సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించారు. స్మార్ట్ ఫోన్‌లకు వచ్చే ఓటీపీలను మభ్యపెట్టి అడుగుతారని, ఎట్టి పరిస్థితుల్లో గుర్తు తెలియని వ్యక్తులకు చెప్పొద్దని వివరించారు. యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని, విద్య, ఉపాధి అవకాశాలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ నాగరాజు

హామీల అమలులో విఫలం


మాట్లాడుతున్న కళ్లెం కృష్ణ

యాదగిరిగుట్ట రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ డిమాండ్ చేశారు. మండలంలోని చిన్నకందుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా డిసెంబర్ 26 నుంచి నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ శత వారోత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కళ్లెపల్లి మహేందర్, కాటం శ్రీకాంత్, జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, సుబ్బూరు నర్సయ్య, స్వామి, సంజీవ, బాలయ్య, శ్రీశైలం, అంజయ్య పాల్గొన్నారు.

యూనిటీ ఫార్మసీ కళాశాలలో వర్క్ షాప్

భువనగిరి రూరల్ : మండలం రాయగిరి గ్రామ యూనిటీ ఫార్మసీ కళాశాలలో క్లీన్ ఆక్సి సొల్యూషన్ అఫిలియేటెడ్ టూ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్లినికల్ రీసెర్చ్, ఫార్మకో విజిలెన్స్‌లో పేషెంట్ సేఫ్టీ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్, పీజీ కళాశాల ప్రిన్సిపల్ సరిత, ఏఓ సునీత, రాజీవ్, ఇస్మాయిల్, అనిత, ప్రియాంక, అహ్మద్, అమర్నాథ్, నాగరాజు, సాహితీ రెడ్డి, పారిజాత, అమూల్య, దివ్య, బాలరాజు, మహేష్, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల పరిశీలన

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డును ఆదివారం జిల్లా సహకార అధికారి ఎస్.శ్రీధర్ సందర్శించారు. మార్కెట్‌లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని శుభ్రం చేసి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కొనుగోళ్లను మరింత వేగంగా నిర్వహిస్తామని తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈఓ ఎరుకల రమేష్ పాల్గొన్నారు.


ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న జిల్లా సహకార అధికారి, సింగిల్‌విండో చైర్మన్